వేల్పూర్‌లో బోనాల ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

నిజామాబాద్‌లో బోనాల పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే ధన్‌పాల్

జిల్లాకేంద్రంలో బోనమెత్తుకున్న జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రతిమారాజ్

ఘనంగా బోనాల పండుగ

రుద్రూర్/ పొతంగల్ / ఖలీల్‌వాడి/ సుభాష్‌నగర్/ వేల్పూర్, జూలై 14 : వర్షాలు సమృద్ధిగా కురిసి పాడీపంట బాగుండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ జిల్లాకేంద్రం తోపాటు పలు గ్రామాల్లో ఆదివారం డప్పువాయిద్యాలు, పోత రాజుల విన్యాసాల మధ్య బోనాలను ఊరేగించారు. గ్రామదేవ తలకు బోనాలు, నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు.

రుద్రూర్ మండలం అంబం గ్రామంలో వీడీసీ ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా నిర్వ హించే విధంగా ఊరడమ్మ ఆలయం నుంచి ఉత్సవాలను ప్రారం భించారు. గ్రామంలోని అన్ని కులాలవారు, చిన్నా పెద్ద తేడా లేకుండా బోనాల పండుగలో పాల్గొన్నారు. మహిళలు బోనాలు, నైవేద్యాలతో డప్పువాయిద్యాల మధ్య ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవతలకు సమర్పించి, పూజలు చేశారు. కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు రెంజర్ల గంగారాం, కార్యదర్శి రాములు, క్యాషియర్ ఆసం రాములు, పట్టెపు రాములు, పోశెట్టి, మంత్రి గంగారాం, శానం హన్మాండ్లు, కపిల్, మహేశ్, సాయిలు, భూషణ్ తదిత రులు పాల్గొన్నారు.

పొతంగల్ మండల కేంద్రంలో బోనాల పండుగను వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డప్పువాయి ద్యాలు, పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. గ్రామదేవ తలకు బోనాలు నైవేద్యాలు సమర్పించి పూజలు చేశారు. కార్య క్రమంలో మాజీ సర్పంచ్ వర్ని శంకర్, గంట్ల విఠల్, నాయ కులు, గంధం పవన్, వినోద్, బజరంగ్ హన్మాండ్లు, ధన్‌రాజ్, సితాలే విజయ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జనరల్ దవాఖాన ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. దవాఖాన సూప రింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్ బోనంతో దవాఖాన నుంచి ప్రభుత్వ మెడికల్ కళాశాలలోని బంగారు మైసమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్లి వస్త్రాలు, ఒడిబియ్యం సమర్పించి, పూజలు చేశారు. ప్రతి ఏడాది ఆషాఢ మాసంలో బోనాల పండుగ నిర్వ హిస్తామని తెలిపారు.

జిల్లాకేంద్రంలోని కోటగల్లీ గాండ్ల సంఘం ఆధ్వర్యంలో కోట మైసమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా హాజరై, బోనం ఎత్తుకొని పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు సిరిగాద ధర్మపురి, 25వ డివిజన్ బీజేపీ నాయకులు పల్నాటి కార్తీక్, హరీశ్‌రెడ్డి, భాస్కర్, గాండ్ల సంఘం పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

వేల్పూర్ మండలకేంద్రంలో ఎల్లమ్మ ఆలయ వార్షికోత్స వాన్ని గౌడ సంఘం సభ్యులు ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. రామాలయం నుంచి ఎల్లమ్మ ఆలయం వరకు బోనాల ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయంలో పూజలు చేశారు.

అంబంలో బోనాల ఊరేగింపులో పాల్గొన్న మహిళలు

పొతంగల్‌లో బోనాల ఊరేగింపు, పోతరాజుల విన్యాసాలు

ఊర పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి

సుభాష్‌నగర్, జూలై 14 : ఇందూరు సంస్కృతీ సంప్రదాయాలకు అద్దంపట్టే ఊర పండుగను ప్రజలందరూ శాంతియుతంగా జరుపుకోవాలని సర్వసమాజ్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ కోరారు. జిల్లాకేంద్రం లోని సిర్నాపల్లి గడి ప్రాంగణంలో సర్వసమాజ్ సమావేశాన్ని ఆదివారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 23న వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో బండారు పోయాలని, 28న ఊరపండుగ నిర్వహించా లని నిర్ణయించామని తెలిపారు. సమావేశంలో సర్వసమాజ్ ప్రధాన కార్యదర్శి బంటు రాజేశ్వర్, ఊరపండుగ కన్వీనర్ రామర్తి గంగాధర్, కో-కన్వీనర్ ఆదె ప్రవీణ్, కిషన్ పట్వారి, భక్తవత్సలం నాయుడు, వినోద్ కుమార్, శరత్‌కుమార్, వివిధ కులసంఘాల అధ్యక్ష కార్యదర్శులు, కులపెద్దలు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

డిచ్‌పల్లి, జూలై 14 : లయన్స్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని మండలంలోని యానంపల్లి శివారులోని ఓ ఫంక్షన్ హాలులో ఆదివారం నిర్వహించారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కైరంకొండ మురళి, గంగరాజు, కోశాధికారి రవీందర్‌తో పాటు సభ్యులతో లయన్స్ పూర్వ జిల్లా గవర్నర్ బసవేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమానికి లయన్స్ జిల్లా పూర్వ గవర్నర్ లక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. లయన్స్ సభ్యులు పెంటయ్య, శ్రీనివాస్, అనిల్ పటేల్, ద్వారక్‌దాస్ అగర్వాల్, డి.యాదగిరి, ఎస్.తులసీదాస్, లక్ష్మణ్, ధర్మరాజు, ప్రవీణ్, పూల్గం హన్మాండ్లు, గురుచరణ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న పరీక్షలు

డిచ్‌పల్లి, జూలై 14 : టీయూ పరిధిలో వన్ టైమ్ చాన్స్ (సీబీసీఎస్) బీఏ/బీ కాం/బీఎస్సీ/బీబీఏ కోర్సులకు 5, 6వ సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలు ఆదివారం 13వ రోజు ప్రశాంతంగా కొనసాగాయి. గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల -నిజామా బాద్, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల-కామారెడ్డి, ఎస్‌ఆర్‌ఎన్‌కే ప్రభుత్వ డిగ్రీ కళా శాల -బాన్సువాడ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల -ఆర్మూర్‌లో పరీక్షలు నిర్వహిం చారు. ఉదయం నిర్వహించిన పరీక్షకు 177 మంది విద్యార్థులకు 166 మంది, మధ్యాహ్నం నిర్వహించిన పరీక్షకు 211 మంది విద్యార్థులకు 197 మంది హాజ రయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ గంటా చంద్రశేఖర్ తెలిపారు.

ధర్పల్లి వీడీసీ ఎన్నిక

వీడీసీ నూతన అధ్యక్షుడిని సన్మానిస్తున్న సభ్యులు

ధర్పల్లి, జూలై 14 : ధర్పల్లి గ్రామాభివృద్ధి కమిటీని మండల కేంద్రంలోని వీడీసీ కార్యాలయంలో ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఇంజపురం మహేం దర్, ఉపాధ్యక్షుడిగా గడ్డం అశోక్, ప్రధానకార్యదర్శిగా రెబ్బ శ్రావణ్‌కుమార్, కోశాధికారిగా మిట్టాపల్లి ప్రభాకర్, ఉపకార్యదర్శిగా సంజి చిన్నబాబన్న, సల హాదారులుగా బాలయ్య, జనార్దన్, పోశెట్టి, గంగారాజం, ప్రవీణ్, అమీరుద్దీన్, సభ్యులుగా రాజేశ్వర్, విశాల్, గంగాధర్‌గౌడ్, సంతోష్, నరేశ్, రాకేశ్, మహిపా ల్‌ను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు ఎస్సై విక్రమ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

గంగపుత్ర అభివృద్ధి కమిటీ కార్యవర్గం..

గంగపుత్ర అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గం

ఖలీల్‌వాడి, జూలై 14 : జిల్లాకేంద్రంలోని గాజులపేట్ గంగపుత్ర సంఘ సభ్యులు జిల్లా గంగపుత్ర అభివృద్ధి కమిటీ కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకు న్నారు. అధ్యక్షుడిగా పల్లికొండ అన్నయ్య, ఉపాధ్యక్షుడిగా నారాయణ, సాయిలు, ప్రధానకార్యదర్శిగా బాలగంగాధర్, కోశాధికారిగా సుధీర్, ప్రచార కార్యదర్శులుగా లింగం, శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులుగా రాజు, దత్తు, అనిల్, ముఖ్యసలహాదారులుగా బాలయ్య, నర్సయ్య, వినోద్ కుమార్, శ్యామ్, న్యాయ సలహాదారులుగా రవికుమార్, గౌరవ సలహాదారులుగా ఆనంద్ ఎన్నికయ్యారు.

పలుగుట్టపై విఠలేశ్వర సప్తభజన

భజన చేస్తున్న మంగిరాములు

నందిపేట్, జూలై 14: మండల కేంద్రంలోని కేదారేశ్వర ఆశ్రమం(పలుగు ట్ట)పై పాండురంగ విఠలేశ్వర స్వామి సప్త భజన కార్యక్రమాలు ఆదివారం ప్రారం భమయ్యాయి. మహారాష్ట్ర నుంచి వచ్చిన సప్త భజన మండలి బృందం సభ్యులు ఏడు రోజులపాటు పాండురంగ విఠలేశ్వ రున్ని స్మరిస్తూ పాటలు, భక్తిగీతాలు, భజ నలు చేస్తారు. ఆశ్రమ వ్యవస్థాపకుడు మంగిరాములు మహారాజ్ సప్తాహాన్ని ప్రారంభించారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక భజనలతోపాటు నిరంతరం ఏడు రోజుల పాటు నిర్విరామంగా భజన జరగనుంది. ఏటా గురుపౌర్ణమికి ముందుగా సప్తభజన నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది.

నేడు వనమహోత్సవంలో పాల్గొననున్న ఎమ్మెల్యే

మోర్తాడ్/భీమ్‌గల్, జూలై14: మోర్తాడ్ మండలం దోన్‌పాల్ గ్రామంలో సోమవారం ఉదయం 10గంటలకు నిర్వహించనున్న వనమహోత్సవం కార్యక్రమంలో మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పాల్గొననున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెడ ఏలియా ఆదివారం ఒక ప్రకటనలో తెలి పారు. నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

నేడు చెక్కుల పంపిణీ..

మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి భీమ్‌గల్ మండలంలో పర్య టిస్తారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తారని పేర్కొ న్నారు. కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

నందిపేట్‌లో..

నందిపేట్, జూలై 14: మండల కేంద్రంలోని రైతువేదికలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను సోమవారం పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ ఆనంద్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నందిపేట్, డొంకేశ్వర్ మండలాల్లోని లబ్ధిదారులకు ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి చెక్కులు అందజే స్తారని , లబ్ధిదారులు రైతువేదిక వద్దకు రావాలని కోరారు.

రథయాత్రలో పాల్గొన్న భక్తులు

ఘనంగా జగన్నాథుని రథయాత్ర

బోధన్, జూలై 14: పట్టణంలో ఆదివారం నీలాద్రి భక్త బృందం ఆధ్వర్యంలో జగన్నాథ రథ యాత్రను వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని అనీల్ టాకీస్ ప్రాంతంలోని విద్యావికాస్ కళాశాల నుంచి బోధన్ ఏసీపీ కె.శ్రీనివాస్, శ్రీ విజయసాయి మేనేజర్ ఐఆర్ చక్రవర్తి, విద్యావికాస్ కరెస్పాం డెంట్ వై.శ్రీనివాస్, స్థానిక నాయకులు రవీందర్ యాదవ్, సురేశ్ ఈనానీలతో కలిసి ప్రారంభిం చారు. రథయాత్ర టీటీడీ కల్యాణ మండపం వద్దకు చేరుకోగా అక్కడ శ్రీ నందన నందన దాస్ హరికథ ద్వారా పూరి జగన్నాథుని రథయాత్ర విశిష్టతను భక్తులకు వివరించారు.

ప్రభుత్వ అదనపు న్యాయవాదికి సన్మానం

ప్రభుత్వ అదనపు న్యాయవాదిని సన్మానిస్తున్న కౌన్సిలర్లు

శక్కర్‌నగర్, జూలై 14: బోధన్ న్యాయస్థానంలో అదనపు ప్రభుత్వ న్యాయవాదిగా ఇటీవల నియమితులైన ఎండీ గౌసుద్దీన్‌ను ఆదివారం కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు సన్మానించారు. కార్య క్రమంలో కౌన్సిలర్ తూము శరత్‌రెడ్డి, కౌన్సిలర్లు మీర్ నజీర్ అలీ (డబ్బు), ఇమ్రాన్‌తో పాటు నాయకులు చిన్న ప్రమోద్, విష్ణు వర్ధన్ రెడ్డి, మయూర్ వైద్య తదితరులు పాల్గొన్నారు.

స్విమ్మింగ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

రుత్వికను అభినందిస్తున్న స్విమ్మింగ్ అసోసియేషన్ ప్రతినిధులు

నవీపేట, జూలై 14: మండలంలోని బినోలా గ్రామానికి చెందిన మిట్టపల్లి రుత్విక రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీల్లో సత్తాచాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. తెలంగాణ రాష్ట్ర స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 13, 14 తేదీల్లో హైద రాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ 9వ తెలంగాణ జూనియర్ అండ్ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ చాంపియన్‌షిప్ -2024 రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీల్లో సత్తా చాటి మూడు బంగారు పతకాలు, రెండు కాంస్య పతకాలను కైవసం చేసుకుంది. స్విమ్మింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చేనెల 6 నుంచి 11 వతేదీ వరకు ఒడిస్సాలో నిర్వహించనున్న పోటీలకు రుత్విక ఎంపికైనట్లు తెలిపారు.

వాటర్‌మన్‌ల ఇష్టారాజ్యం

మోర్తాడ్, జూలై14: కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో నల్లానీళ్లు ఎప్పుడు వస్తాయో, ఎప్పుడు రావో తెలియని పరిస్థితి నెలకొంది. మండల కేంద్రంలో కొన్ని ఏరియాలకు శనివారం పూర్తిస్థాయిలో నీరు రాలేదు. ఆదివారం అసలే నీరు రాలేదు. కమ్మర్‌ప ల్లిలో వనభోజనాలకు వెళ్లడం, బంధువులు రావడంతో నీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందు పడ్డారు. నీటి సరఫరా విషయం తెలుసుకునేందుకు వాటర్‌మన్ రాజేంద ర్‌కు 'నమస్తే తెలంగాణ' ఫోన్‌లో సంప్రదించగా మోటరు చెడిపోయింది చూస్తాం.. సాయంత్రం నీళ్లు వస్తాయని సమాధానం ఇచ్చారు. కానీ సాయంత్రం కూడా నీరు రాలేదు. నీరు రాలేదని మళ్లీ ఫోన్ చేయగా 'మోటారు అప్పుడే మంచిగయ్యింది, రేపు పొద్దున వస్తాయి' అని సమాధానం ఇచ్చారు. విషయాన్ని జీపీ కార్యదర్శి శాంతికు మార్ దృష్టికి తీసుకెళ్లగా తనకు తెలియదని, అడిగి తెలుసుకుంటానని చెప్పారు. ఆర్ డబ్ల్యూఎస్ ఏఈకి ఫోన్ చేయగా అడిగి చెపుతాను అని చెప్పి మళ్లీ స్పందన రాలేదు. ఆదివారం నీళ్లు రాక చాలామంది ఇబ్బందులు పడ్డారు. నీటి సరఫరాపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

జర్నలిస్టులకు రక్త పరీక్షలు

ఆర్మూర్‌టౌన్, జూలై14: పట్టణంలోని గంగా హాస్పిటల్ వైద్యులు నవనాథపురం ప్రెస్ క్లబ్ జర్నలిస్టులకు ఆదివారం రక్త పరీక్షలు నిర్వహించారు. 71 మంది జర్నలిస్ట్ లకు రక్త పరీక్షలు నిర్వహించామని డాక్టర్ అమృత్ రాంరెడ్డికి తెలిపారు.

కొనసాగుతున్న ఊరపండుగ

శక్కర్‌నగర్, జూలై 14: బోధన్ పట్టణంలో ఊరపండుగలో భాగంగా ఆదివారం ఆరెత్తే కార్యక్రమం నిర్వహించారు. నడిఊరు హనుమాన్ మందిరం వద్ద కట్టిన ముడు పును ఈనెల 20వ తేదీన విప్పి, పండుగను ఘనంగా నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఆదివారం వ్యాపారులు, వారసంతలో విరాళాల సేకరణ కోసం ఆరెత్తే కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేకరించిన విరాళాలను ఊర పండుగకు వినియోగిస్తారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సింగం బాగారెడ్డి, గ్రామ పెద్దలు రుద్ర సత్యనారాయణ, గుమ్ముల అశోక్ రెడ్డి తదితరుతు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం

రెంజల్, జూలై 14: మండల కేంద్రంలోని 33/11 కేవీ సబ్ స్టేషన్‌లో సోమవారం వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్న ఏఈ రాజాలింగం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వినతులు స్వీకరిస్తామని, వినియోగదారులు సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

ఆదివారం గ్రామాలకు రాని ఆర్టీసీ బస్సులు

రెంజల్, జూలై 14: ప్రభుత్వ పాఠశాలలకు ప్రతి ఆదివారం సెలవు కావడంతో ఆర్టీసీ అధికారులు కొన్ని రూట్లలో బస్సులను రద్దు చేస్తున్నారు. నిజామాబాద్-2 డిపో మండలంలోని కందకుర్తి వరకు ఉదయం, సాయంత్రం, సమయాల్లో రోజూ రెండు ట్రిప్పులు బస్సు నడుస్తుంది. ఈ సర్వీస్‌ను ఆదివారం రద్దు చేస్తున్నారు. ఆర్టీ సీలో బస్సుల్లో ప్రయాణం కోసం మహిళలు ఎదురు చూస్తున్నారు.

ముప్కాల్‌లో 'స్వచ్ఛ పక్వాడ్ -2024'

ముప్కాల్, జూలై 14: భారత్ పెట్రోలియం సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛత పక్వాడ్-2024లో భాగంగా సిబ్బంది ఆదివారం మండల కేంద్రంలో పరిసరాలను పరిశుభ్రత చేపట్టారు. రోడ్లపై చెత్తను తొలగించారు. స్వచ్ఛత పక్వాడ్-2024 కార్యక్రమం సోమ వారం ముగియనుంది.

మోర్తాడ్, కమ్మర్‌పల్లి మండలాల్లో ఆదివారం అన్ని కులసంఘాల ఆధ్వర్యంలో ప్రజలు వనభోజనాలకు తరలివెళ్లారు. గ్రామదేవతలకు పూజలు నిర్వహించి, కుటుంబ సమేతంగా వనభోజనాలకు తరలివెళ్లారు. బంధువులను పిలుచుకుని పిల్ల పాపలతో ఆహ్లాదంగా గడిపారు. - మోర్తాడ్, జూలై14

తాళం వేసిన ఇంట్లో చోరీ

వినాయక్‌నగర్, జూలై 14 : జిల్లాకేంద్రంలోని వినాయక్‌నగర్‌లో తాళం వేసి ఉన్న ఓ ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడ్డారు. పూలాంగ్ బ్రిడ్జి సమీపంలో బ్యాంగిల్ స్టోర్ నిర్వహించే వెంకట్ శనివారం ఇంటికి తాళం వేసి కుటుంబస భ్యులతో వేములవాడ దైవదర్శనానికి వెళ్లాడు. ఆదివారం ఉదయం పనిమనిషి వచ్చి చూడగా ఇంటి తాళం ధ్వంసం చేసి ఉండడంతో వెంటనే ఆమె ఇంటి యజ మానికి సమాచారం అందించింది. విషయం తెలుసుకున్న ఫోర్త్ టౌన్ పోలీ సులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, క్లూస్‌టీం సహాయంతో వివరాలను సేకరిం చారు. బీరువాను ధ్వంసం చేసి, అందులో ఉన్న సుమారు 7 తులాల బంగారు నగలతో పాటు కొంత నగదును ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపడుతున్నట్లు ఇన్‌చార్జి ఎస్సై పాండేరావు తెలిపారు.

గుమ్మడి ఫౌండేషన్‌కు రూ. 30 వేల విరాళం

కోటగిరి, జూలై 14 : ఎక్లాస్‌పూర్ క్యాంప్‌లో ఉన్న గుమ్మడి ఫౌండేషన్ అనా థాశ్రమానికి ఈఎస్ఐ దవాఖాన ఎర్రగడ్డ సర్జర్ వైద్యుడు పూర్వ రూ.30 వేలు ఆదివారం విరాళం అందజేశారు. అనాథల సంక్షేమానికి తనవంతుగా రూ.30 వేలను ఆశ్రమ మేనేజర్ మధుకర్‌కు అందజేశారు. అనంతరం పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆర్మీ లీగల్ అడ్వైజర్ సంజయ్ ఆర్మీలో ఆసక్తి ఉన్న పిల్లలకు ఎంపిక విధానం, క్రమశిక్షణ గురించి అవగాహన కల్పించారు.

న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షుడి నియామకం

వినాయక్‌నగర్, జూలై 14 : న్యాయవాద పరిషత్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షు డిగా సీనియర్ న్యాయవాది, నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగ న్‌మోహన్ గౌడ్ నియామకమయ్యారు. పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర న్యాయవాద పరిషత్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, కోశాధికారి మంగూలాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు సభ్యుల అభిప్రాయాలను సేకరించి, జగన్‌మోహన్ గౌడ్‌ను పరిషత్ అధ్యక్షుడిగా నియ మిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సమావేశంలో న్యాయవాదులు బంగారి కృష్ణా నంద్, వెంకటేశ్వర్, సాయిరెడ్డి, మాణిక్‌రాజు, రవి, నారాయణ దాస్, విఘ్నేశ్, శాస్త్రి, కేశవ్, వసంత్‌రావు, ఉదయకృష్ణ, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామదేవతలకు జలాభిషేకం

వరదపాశం కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు

జక్రాన్‌పల్లి, జూలై 14 : వర్షాకాలం ప్రారంభమై నెలరోజులు గడుస్తున్నా ఆశిం చిన స్థాయిలో కురవకపోవడంతో మండలంలోని వివిధ గ్రామాల్లో వీడీసీల ఆధ్వర్యంలో గ్రామదేవతలకు ఆదివారం జలాభిషేకం చేశారు. మండలకేంద్రం లోని దేవుని తోటలో ఉన్న లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో వర్షాలు కురు వాలని వరదపాశం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పం చులు బాలకిషన్, నర్సా రెడ్డి, ఎంపీటీసీ గంగారెడ్డి, సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, గ్రామకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 6th నవంబర్-కార్తీక మాసంలో కాశీ+12 క్షేత్రాలు. Ac Bus 20 స్లీపర్+20 సిట్టింగ్ 15 రోజులు. చార్‌ధాం 20th, సెప్టెంబర్ 3rd Ac. సంప్రదించండి: 9676637578.
NT-339536

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నేటి బైక్‌ర్యాలీకి తరలిరావాలి

రుద్రూర్, జూలై 14 : రాష్ట్ర ఆగ్రోస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి నేడు బాన్సువాడకు వస్తున్న కాసుల బాల్‌రాజ్‌కు ఘన స్వాగతం పలికేందుకు కార్యకర్తలు తరలిరావాలని కాంగ్రెస్ మండల అధ్య క్షుడు తోట అరుణ్‌కుమార్ కోరారు. బాన్సువాడలో ఆయన ఆదివారం విలేకరు లతో మాట్లాడారు. కొయ్య గుట్ట నుంచి ఎస్ఎన్‌బీ ఫంక్షన్ హాలు వరకు బైక్ ర్యాలీ ఉంటుందని, అనం తరం సభ నిర్వహించను న్నట్లు తెలిపారు.



కార్యక్రమంలో పాల్గొన్న విశ్వశాంతి పాఠశాల 2001- 2002 ఎస్సెసీ బ్యాచ్ విద్యార్థులు



మాణిక్‌భవన్ పాఠశాల 1995-96 బ్యాచ్ ఎస్సెస్సీ విద్యార్థులు



కిసాన్‌నగర్‌లో సమావేశమైన 2000-2001 బ్యాచ్ విద్యార్థులు

అ'పూర్వ' సమ్మేళనం

డిచ్‌పల్లి, జూలై 14 : నగరంలోని విశ్వశాంతి హైస్కూ ల్‌లో 2001-2002లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని బర్ధిపూర్ శివారులోని కృష్ణ హోటల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. 22 ఏండ్ల తర్వాత విద్యార్థులందరూ ఒకే వేదికపై కలుసుకొని ఆప్యా యంగా పలకరించుకున్నారు. కుటుంబసభ్యుల వివరాలు, ఉద్యోగం, వ్యాపార విషయాలను ఒకరినొకరు అడిగి తెలుసు కొని, రోజంతా సందడిగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులు, పాఠశాల కరస్పాండెంట్ రోజారాణిని శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్ర మంలో పూర్వ విద్యార్థులు అమ్రిష్, వనమాల భాస్కర్, ఫణి రాజ్, శ్రీకాంత్‌రెడ్డి, రాంచందర్, రాజ్‌కుమార్, అనిల్‌తోపాటు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

మాణిక్‌భవన్ 1995-96 బ్యాచ్ విద్యార్థులు..

ఖలీల్‌వాడి, జూలై 14 : జిల్లాకేంద్రంలోని మాణిక్ భవన్ పాఠ శాలలో 1995-96లో పదోతరగతి చదివిన విద్యార్థులు అదే పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. నృత్యాలతో సందడి చేశారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యా యులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళీకృష్ణ, కాంతయ్య, సాయిలు, సురేందర్, సంతోష్, దయానంద్, ప్రకాశం, మల్లేశం, పూర్వ విద్యార్థులు పాల్గొ న్నారు.

2000-01 బ్యాచ్ విద్యార్థులు ..

బాల్కొండ, జూలై 14: మండలంలోని కిసాన్‌నగర్ ప్రభుత్వ పాఠశాల టెన్త్ 2000-01 బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. 23 ఏండ్ల తర్వాత ఒక్కచోట కలుసుకో వడం ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు. పూర్వ ఉపాధ్యా యులను సన్మానించారు.